MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
GHMC hmda TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 28-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


2లో

## రామగుండము పోలీస్ కమీషనరేట్ రామగుండం కమిషనర్. చేతుల మీదగా ఇయర్.వార్షిక పత్రిక రిలీజ్

- 2024 తో పోల్చుకొంటే 2025 లో ఆస్తి నష్టం యొక్క రికవరీ శాతం 22% పెరిగింది.
- సమర్థవంతమైన ముందస్తు పోలీసింగ్, పటిష్టమైన నిఘా వ్యవస్థ, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, పటిష్టమైన నిఘా, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ వల్ల సాధ్యమైంది
- నూతన సంవత్సరంలో నేర నియంత్రణ, ప్రజా భద్రత, మహిళల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల పై ప్రత్యేక దృష్టి. గంజాయి, మత్తు పదార్థాల రహిత కమీషనరేట్ నిర్మాణానికి కృషి.
- పోలీసుల పనితీరుపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం మరింత పెరిగింది.

పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 28 న్యూస్ : 2025 సంవత్సరంలో, రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో లాభం కోసం హత్యలు, దోపిడీలు, ఇళ్లలో దొంగతనాలు, హత్యకు సమానమైన నేరాలు (కల్పబుల్ హోమిసైడ్), అల్లర్లు, అత్యాచారాలు, మోసాలు, హత్యాయత్నాలు వంటి ప్రధాన నేరాలు 2024 సంవత్సరంతో పోలిస్తే గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఇది సమర్థవంతమైన ముందస్తు పోలీసింగ్, పటిష్టమైన నిఘా వ్యవస్థ, శాఖల మధ్య మెరుగైన సమన్వయం ఫలితమని సీపీ పేర్కొన్నారు. అపహరణలు, తీవ్రమైన గాయాల కేసులు, సాధారణ దొంగతనాలు వంటి కొన్ని నేరాల్లో స్వల్ప పెరుగుదల నమోదైనప్పటికీ, నిరంతర పర్యవేక్షణ, సిసి కేమరాల ఏర్పాటు ,పోలీసుల పెట్రోలింగ్,



## ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

- అంగరంగ వైభవంగా పత్రీజీ ధ్యాన మహాయాగం
- కడ్తాల్ మహా పిరమిడ్ లో వివిధ పిరమిడ్ల ఏవీల ప్రదర్శన


4లో



## నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన టి.కృష్ణమోహన్‌రెడ్డి

గండిపేట(క్రైం మిర్రర్): నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా టి.కృష్ణమోహన్‌రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. జీహెచ్‌ఎంసీ వార్డుల డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా తుది జాబితాలో నార్సింగి, మణికొండ, నెక్నాంపూర్ గండిపేట, కోకాపేట ఐదు డివిజన్లతో నూతనంగా ఏర్పడ్డ నార్సింగి సర్కిల్(45)కు డిప్యూటీ కమిషనర్‌గా శనివారం మణికొండ పురపాలక భవనంలో పదవీ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు.



# రామగుండము పోలీస్ కమీషనరేట్ రామగుండం కమిషనర్. చేతుల మీదగా ఇయర్.వార్షిక పత్రిక రిలీజ్

ఆకస్మిక వాహనాల తనిఖీలు ,కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు, విజిబుల్ పెంపొందించడం, ప్రజలతో సమన్వయం, అవగహన కార్యక్రమాల ద్వారా నేరాల గుర్తింపు, విచారణ, స్పందన మరింత బలోపేతం అయ్యాయి. దీని వల్ల ప్రజా భద్రత, పోలీసులపై ప్రజల విశ్వాసం మరింత పెరిగిందని పోలీస్ కమీషనర్ తెలిపారు. ఆస్తి నష్టం తగ్గించడంలో, దొంగిలించిన ఆస్తులను తిరిగి పొందడంలో మంచి పురోగతి సాధించారు. గత ఏడాదితో పోలిస్తే ప్రజలకు జరిగిన ఆస్తి నష్టం స్పష్టంగా తగ్గింది, అలాగే రికవరీల శాతం పెరిగింది. ఇళ్లలో దొంగతనాలు, ఆస్తి సంబంధిత నేరాల్లో నిందితులను త్వరగా గుర్తించడం, వారిపై నిరంతరం వారి కదలికలు, జైలు నుండి విడుదల కావడం తో వారిపై నిఘా ఉంచడం ఫాలోఅప్ చేయడం వల్ల ప్రజలకు నష్టం తగ్గిందన్నారు. దీని వల్ల పోలీసుల పనితీరుపై ప్రజల్లో నమ్మకం మరింత పెరిగింది. ఇది పోలీసుల సమర్థమైన దర్యాప్తు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, పటిష్టమైన నిఘా, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ వల్ల సాధ్యమైందని తెలిపారు.ఏనూతన సంవత్సరంలో శాంతి భద్రతలు భంగం కలగకుండా, ప్రజలు నిర్భయంగా జీవించే వాతావరణాన్ని కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత పెంచి, నేర నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ, షీ–టీమ్స్, హెల్ప్ డెస్క్‌లను మరింత బలోపేతం చేసి, మహిళలు, యువతులు ఎలాంటి భయం లేకుండా బయటకు వెళ్లే పరిస్థితిని కల్పిస్తామని తెలిపారు. మహిళలపై వేధింపులు, అసభ్య ప్రవర్తనకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల విలువైన ప్రాణాలు కోల్పోకుండా ప్రజలు స్వచ్ఛందంగా నియమాలను పాటించాలని కోరారు. అదేవిధంగా సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, డిజిటల్ అరాచకాలను గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తతే ప్రధాన రక్షణ అని తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాల రహిత రామగుండం పోలీస్ కమీషనరేట్ నిర్మాణమే తమ సంకల్పమని స్పష్టం చేస్తూ, డ్రగ్స్, మత్తు పదార్థాల సరఫరా, వినియోగంపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తామని చెప్పారు. యువత భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలపై ప్రజల సహకారంతో పూర్తిగా అరికడతామని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖతో కలిసి పనిచేసినప్పుడే శాంతియుత, సురక్షిత సమాజం సాధ్యమవుతుందని, ఏ చిన్న సమాచారం అయినా పోలీసులకు అందించాలని సీపీ పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్ర %మీజ% ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించిన తేదీ: 03.02.2025 రోజు నుండి రాజకీయ పార్టీల జాతీయ మరియు రాష్ట్ర స్థాయి నాయకుల ప్రచార కార్యక్రమాలు , బహిరంగ సభలు , రోడ్ షోలుబందోబస్తు ఏర్పాట్లు మరియు ప్రజా ప్రతినిధులకు భద్రతా ఏర్పాట్లు అలాగే అభ్యర్థులు నామినేషన్ వేసేరోజు నామినేషన్ కేంద్రం వద్ద బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగింది. రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలోని సమస్యాత్మక, సాధారణ, %ాఔజు% పోలింగ్ కేంద్రాలను గుర్తించి, కమిషనరేట్ పరిధిలో ఎలక్షన్ సెల్ ను ఏర్పాటు చేసి, ఎన్నికల ప్రక్రియను ఎప్పటికి అప్పుడు పర్యవేక్షించి ఎన్నికలకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేసి ఎక్కడ కూడా ఏలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా తేది: 27.02.2025 రోజు ప్రశాంతమైన స్వేచ్ఛయుతమైన వాతావరణంలో ఎన్నికల ఓటింగ్ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా మరియు శాంతియుతంగా నిర్వహించేందుకు పక్కాగా ప్రణాళికాబద్దంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. మొత్తం (450) పోలీస్ సిబ్బంది మరియు17.5 %ావవ్‌ఆశీఅం ాాతీఎవఎ టశీతీఎవ% తో పటిష్టమైన పోలీసు బందోబస్తు తో ఎన్నికల బందోబస్తును విజయవంతంగా పూర్తి చేశాము.

# కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల విమర్శలకు తెలుగు భాష సిగ్గుపడుతుంది..



**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష పార్టీ బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతున్న భాషను చూసి తెనేలొలుకు తెలుగు భాష సిగ్గుపడుతుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్దిపెల్లి సత్యమ్ విమర్శించారు. ఇరు పార్టీలు మాట్లాడుతున్న భాష వారి అనైతికతకు అద్దం పడుతుందని వారి స్థాయిని మరిచి విమర్శించుకుంటున్నారని అన్నారు. రాజకీయాల్లో విమర్శలు సద్విమర్శలుగా ఉండాలి తప్ప ప్రజలు అసహ్యించుకునే స్థాయికి దిగజారకూడదని అన్నారు. అధికార పీఠం ఏ ఒక్కరికి శాశ్వతం కాదని ప్రజల మనసు దోచుకునే విధంగా పరిపాలన ఉన్నప్పుడే పీఠం పదిలంగా ఉంటుందని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు గ్రహించాలని అన్నారు. ప్రజలు ఓటేసి మిమ్మల్ని అందలం ఎక్కించింది ప్రజల సమస్యలను తీర్చి ప్రజల మన్ననలను పొందడానికి మాత్రమేనని ప్రజల కష్టనష్టాలను మరచి విమర్శలు ప్రతి విమర్శలు చేసుకోవడం కోసం కాదన్నారు. అధికారపక్షం ప్రజలకు ఇవ్వబోయే సంక్షేమ పథకాల గురించి చెప్పాలని ప్రతిపక్షాలు వాటిపై సూచనలు సలహాలు చేస్తూ ప్రజలకు మద్దతుగా నిలబడాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే శిరోధార్యం అని భావించి ఇకనైనా అధికార ప్రతిపక్షాలు దురుసు మాటలు తగ్గించి హుందాగా మసులుకోవడం నేర్చుకోవాలని హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో అధికారం ఎవరి సొత్తు కాదని అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా మాట్లాడడం మానుకోవాలని లేకుంటే అవకాశం వచ్చినప్పుడు ప్రజలు ఓటు అనే వజ్రాయుధంతో వేటు వేస్తారని గమనించి రాజకీయ నైతిక విలువలకు కట్టుబడి అధికార ప్రతిపక్షాలు విమర్శలు చేసుకోవాలని డిమాండ్ చేశారు,

# నార్సింగి సర్కిల్‌లోని డివిజన్‌ల ప్రజల మంచినీటి బిల్లుల సమస్యలను జలమండలి అధికారులు పరిష్కరించాలి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మంచినీటి బిల్లుల కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించేలా జలమండలి అధికారులు చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.అంజన్‌కుమార్‌యాదవ్, మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డిలు అన్నారు. ఈ మేరకు శనివారం నార్సింగి సర్కిల్ జలమండలి డీజీఎం శ్రీనివాస్‌రెడ్డి, ఏజీఎం మహేష్, మేనేజర్ రామకృష్ణారెడ్డిలను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నార్సింగి సర్కిల్‌లోని మణికొండ, నెక్నాంపూర్, గండిపేట, కోకాపేట్ డివిజన్లలోని జలమండలి వేసిన బిల్లులను (2021 నుంచి సెప్టెంబర్ నుంచి 2025 డిసెంబర్ నెల వరకు) ఇప్పటి వరకు వెస్తున్నటువంటి బిల్లులను సుమారుగా 56 నెలల నీటి బిల్లులు వేయడం జరిగిందన్నారు. ఒకొక్కరికి 7.90 లక్షల బిల్లు ఉందన్నారు. ఇది ప్రజల పైన ఒకేసారి భారం పడుతుందన్నారు. ఈ నీటి బిల్లులను రద్దు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇది వరకు పాత జీహెచ్ఎంసీలో ప్రజలకు ఒక ఇంటికి 20 వేల లీటర్ల వరకు ఉచిత మంచినీటి సరఫరా ఉందన్నారు. కానీ పాత మున్సిపాలిటీల ఈ నియమాలు వర్తించదు అని నిలదీయడం జరిగిందన్నారు. పాత జీహెచ్ఎంసీ ప్రజలకు ఒక న్యాయం మున్సిపాలిటీలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. ప్రజలు అంతా బిల్లు చెల్లించాలని జలమండలి అధికారులు బిల్లులు పంపిణి చేస్తున్నారన్నారు. పాత జీహెచ్ఎంసీలోని ఏదైతే నియమం ఉన్నదో అదే విధంగా మున్సిపాలిటీలో కూడా వర్తింపజేయాలన్నారు. బిల్లులని వెంటనే రద్దు చేస్తూ నూతనంగా



ఏర్పాటు చేసిన డివిజన్లలో కూడా ఇంటికి 20 వేల లీటర్ల నీటిని ఉచితంగా ఇవ్వాలన్నారు. కొత్త బిల్లులను పంపిణీ చేయలని కోరారు. జలమండలి అధికారులు సానుకూలంగా స్పందించారని తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, నార్సింగి అధ్యక్షులు నాగేష్, మణికొండ అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు చిలుకూరి బీరప్ప, భిక్షపతియాదవ్, శివరాజ్, గణేష్, సిద్ధప్ప, రాజేష్, భీమ్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, వేణు, శివరాజ్‌చారి, మణికొండ డివిజన్, నార్సింగి డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంతం నెగ్గించుకున్నా శివరాంపల్లి గ్రామస్తులు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి డివిజన్ ల విభజనలో శివరాంపల్లిని సులేమాన్ నగర్ డివిజన్ లో కలపడాన్ని వ్యతిరేకించిన గ్రామస్తులు ఎట్టకేలకు పంతం నెగ్గించుకున్నారు. శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ వివిధ నుంచి తొలగించి రాజేంద్రనగర్ డివిజన్ లో కలపాలంటూ 300 లకు పైగా ఫిర్యాదులు రావడంతో అధికారులు శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ డివిజన్ నుంచి తొలగించి రాజేంద్రనగర్ డివిజన్ లోకి అధికారులు కలిపారు. శివరాంపల్లి ని రాజేంద్రనగర్ లో కలపడాన్ని స్వాగతించారు. శివరాంపల్లి గ్రామాన్ని రాజేంద్రనగర్ లో కలపడానికి సహకరించిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో షాగా ప్రతాపరెడ్డి రాగిశెట్టి యాదిరెడ్డి పెండ్యాల చంద్రమోహన్, పడమటి శ్రీధర్ రెడ్డి, మాదురి ప్రభాకర్ రెడ్డి, బండారి శంకర్, దాసరి రమేష్, జీవన్ దాస్, సత్యనారాయణ రెడ్డి, సంజీవరెడ్డి, సదాల నరేందర్ రెడ్డి, చెన్నా రెడ్డి, రణధీర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, మోహన్ రావు,రామకృష్ణ లు ఉన్నారు.



# పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీసీపీ బి. రామ్ రెడ్డి

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్. 28న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి పెద్దపల్లి పోలీస్ స్టేషన్ నందు సర్కిల్ కార్యాలయాన్ని పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి సందర్శించి తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా, సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం రికార్డు , ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు. సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్, ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. ఎస్ ఓ పి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. రికార్డులను పరిశీలించి, పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. సర్కిల్ శాంతిభద్రతల పరిరక్షణ, గ్రామాల్లో పెట్రోలింగ్, డయల్ 100 ఫిర్యాదులపై సత్వర స్పందన వంటి విషయాలపై డీసీపీ సీఐ ప్రవీణ్ కుమార్ నీ అడిగి తెలుసుకున్నారు.కమ్యూనిటీ పోలిసింగ్ లో



భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా సి సి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామశీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తనిఖీ లలో పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ పెద్దపల్లి ఎస్సై లక్ష్మణరావు. కళ్యాణపు నరేష్ మరియు పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఉత్తమ్ నగర్ లో గల వివేకానంద పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన తొమ్మిది మరియు 10వ తరగతి గదులను స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్తమ్ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న వివేకానంద పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి లాభపక్ష లేకుండా నామమాత్రపు ఫీజులు తీసుకుంటూ విద్యార్థులకు విద్యాబోధన అందించడం అభినందనీయం అని పేర్కొన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులను ఉత్తమ ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు అందిస్తున్న విద్యా విద్యా బోధనలు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు కూడా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు.



అనంతరం ఉత్తమ్ నగర్ కాలనీలో ఉన్న పలు సమస్యలను సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు విజయకుమార్ సంక్షేమ సంఘం ప్రతినిధులు కెప్టెన్ సాయిబాబా పాఠశాల కరస్పాండెంట్ ఆర్గనైజ్డ్ సాయిబాబాగౌడ్,బెనర్జీ ప్రిన్సిపాల్ సంధ్య నాతోపాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఐడీఓసీలో ఉద్యోగుల విశేష స్పందన

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** ఈ రోజు టీఎన్జీవోస్, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన ఉద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఉత్సాహంగా, అధిక సంఖ్యలో పాల్గొని టీఎన్జీఓఎస్ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ, బీసీ సంక్షేమ శాఖ, ఎస్.టి సంక్షేమ శాఖ, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ (డీడబ్ల్యూఓ), ఎస్.సీ సంక్షేమ శాఖ, ఎస్.సీ కార్పొరేషన్ కార్యాలయ ఉద్యోగులు అలాగే ఐడీఓసీ ఖమ్మంలో పనిచేస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని టీఎన్జీవోస్ సభ్యత్వం నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు శ్రీ గుంటుపల్లి శ్రీనివాసరావు గారు పాల్గొని, ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా టీఎన్జీవోస్ యూనియన్ సభ్యత్వం తీసుకొని యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.అలాగే ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కోశాధికారి శ్రీ వెంకన్న గారు, వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. అస్లాం ఖాన్ గారు, పబ్లిసిటీ సెక్రటరీ శ్రీ ఎర్రమళ్ళ శ్రీనివాసరావు గారు, టీఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షులు శ్రీ ప్రభాకరాచారి గారు, నగర శాఖ ఈసీ మెంబర్ శ్రీ కే. పవన్ కుమార్ గారుశ్రీ ఎం. చంద్రశేఖర్ గారు, పరిపాలన అధికారి, బీసీ సంక్షేమ శాఖ, ఖమ్మం,శ్రీ నారాయణ రెడ్డి గారు, పరిపాలన అధికారి, ఎస్.టి సంక్షేమ శాఖ, ఖమ్మం,శ్రీ వెక్కిరాల శ్రీనివాసరావు గారు, పరిపాలన అధికారి,శ్రీ సముద్రాల శ్రీనివాసరావు గారు, పరిపాలన అధికారి, ఎస్.సీ సంక్షేమ శాఖ, ఖమ్మం,అలాగే శ్రీ రాంబాబు గారు, శ్రీనివాస్ గారు, నాగార్జున గారు రవికిరణ్ గారు, రాకేష్ గారు శారద గారు ఫాతిమా గారు రంగు రమాదేవి గారు తదితర ఉద్యోగులు పాల్గొని ఈ సభ్యత్వ కార్యక్రమమును విజయవంత చేసినారు







# మాట నిలబెట్టుకున్న గొల్లగూడ నూతన సర్పంచ్ కవితశేఖర్..

- గ్రామస్తుల కోసం కొత్త మోటార్ బిగించి నీటి సమస్యకు పరిష్కారం.
- హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపిన గ్రామస్తులు..

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన మాటను ఓ గ్రామ నూతన సర్పంచ్ నిలబెట్టుకున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామంలోని తాగునీటి సమస్యను తీర్చారు. వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం గొల్లగూడ గ్రామానికి చెందిన పర్వేద (కొనాదొడ్డి) కవితశేఖర్ సర్పంచ్. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో తన సొంత ఖర్చులతో బోరు నూతన మోటార్ వేయించి నీటి సమస్యను తీర్చారు.దింతో త్రాగునీటి సమస్యను పరిష్కరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి సర్పంచ్ పర్వేద కవితశేఖర్ ను అభినందించారు.ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్య ఏమైన ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని తెలిపారు.గొల్లగూడ గ్రామ ప్రజలు గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడానికి సహకరించాలని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# 30న చతుర్ధ వార్షిక ద్వాదశ ఆవృతి సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆనంద్ బాగ్ లోని బృందావన్ గార్డెన్ లో ఈ నెల 30వ తేదీన 3333 మంది భక్తులతో నాలుగు కోట్ల నామ జపం (సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం) నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుల ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఉదయం సుప్రభాత,తోమాల, అర్చన, ఉంజల్ సేవలతో మొదలై కళ్యాణోత్సవం, పవళింపు సేవలతో ముగుస్తాయని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం ని విజయవంతం చేయాలని కోరారు.





# డ్రైనేజీ నిర్మాణ పనులను ఎలాంటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలి

**వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, డిసెంబర్ 27 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ ఆశా నగర్ హైటెన్షన్ లైన్ రోడ్డు లోని నూతనంగా నిర్మిస్తున్న వర్షపు నీటి కాలువ (బాక్స్ డ్రైన్) నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. అలాగే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ నిర్మాణ పనులను ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పాండు గౌడ్, పోశెట్టిగౌడ్, దాతి రమేష్, నిరంజన్, సూరిబాబు, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యటన

**బాలానగర్, డిసెంబర్ 27 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వాల్మీకి నగర్ లో కాలనీకి అనుకొని ఉన్న ఔట్లెట్ వద్ద చెత్త పేరుకుపోవడంతో ఔట్లెట్ గుండా నీరు బయటికి పోకుండా కాలనీలోకి డ్రైనేజీ మురుగు నీరు రివర్స్ వస్తుందని స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ జలమండలి కార్మికులతో కలిసి పర్యటించడం శనివారం పర్యటించారు. ఔట్లెట్ వద్ద చెత్త పేరుకుపోవడం వల్ల ఈ సమస్య వచ్చిందని ఏఈ, జిహెచ్ఎంసి, ఏఈ రాధాకృష్ణ తో ఫోన్లో మాట్లాడి వెంటనే జెసిబి పంపించి అవుట్లెట్ వద్ద చెత్త తీసివేయమని ఆదేశించారు. అనంతరం జలమండలి మేనేజర్ అనిల్ తో ఫోన్లో మాట్లాడి నాలా లోపలికి పోయే విధంగా మూడు లేదా నాలుగు పైపులు వేసి సమస్య పునరావృత్తం కాకుండా చూడాలని సూచించారు. అనంతరం కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ రిటర్నింగ్ వాళ్ పనులకు నిధులు మంజూరూ అయ్యాయని అతి త్వరలో చేపల మార్కెట్ నుండి కేతాన్ బ్రిడ్జి వరకు రిటర్నింగ్ వాల్ పనులు కూడా ప్రారంభమవుతాయని కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీహరి చారి, ప్రధాన కార్యదర్శి అశోక్ చారి, సాయి రెడ్డి, రాము గౌడ్, శివ, మురారి, మోహిత్, ముజీబ్ తదితరులు పాల్గొనారు.



# ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

**అంగరంగ వైభవంగా పత్రీజీ ధ్యాన మహాయాగం**

**కడ్తాల్ మహా పిరమిడ్ లో వివిధ పిరమిడ్ల ఏవీల ప్రదర్శన**





**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** తూర్పు గోదావరి జిల్లా పేరవరంలో గల శ్రీ వశిష్ట గౌతమి మహాపిరమిడ్ ధ్యాన శక్తి క్షేత్రం ఏవీని శనివారం కర్తాల్ మహా పిరమిడ్ వద్ద ప్రదర్శించారు. అనంతరం మాట్లాడిన ట్రస్ట్ సభ్యులు గత నవంబర్ 11న బ్రహ్మర్షి పత్రీజీ జన్మదినం రోజు శ్రీ వశిష్ట గౌతమి మహాపిరమిడ్ ధ్యాన శక్తి క్షేత్రం మొదటి వార్షికోత్సవం జరుపుకున్నామని తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 13 నుంచి 19 వరకు నిర్వహించే ఉగాది ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ రావాలని ఆహ్వానించారు. కర్నాటక రాష్ట్రం, చిత్రదుర్గ జిల్లా,ఆదివల్ గ్రామంలో గల మహామైత్రేయ పత్రీజీ పిరమిడ్ గురించి ట్రస్ట్ సభ్యులు వివరించారు. మహామైత్రేయ పత్రీజీ పిరమిడ్ కర్నాటక రాష్ట్రంలో రెండవ అతిపెద్ద మెగా పిరమిడ్ అని తెలిపారు. లైట్ వర్కర్స్ టీం గురించి నిర్వాహకులు రంజిత్ కుమార్ వివరించారు. బ్రహ్మర్షి పత్రీజీ ఆశయ సాధనలో భాగంగా అందరికీ ధ్యానాన్ని అందించాలన్న ఉద్దేశంతో లైట్ వర్కర్స్ టీవీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విజయవాడ సమీపాన గల మానససరోవరం సిద్ధార్థ పిరమిడ్ గురించి మానససరోవర ధ్యాన ఆశ్రమ వ్యవస్థాపకులు కళ్లం రామిరెడ్డి తెలిపారు.వచ్చే ఏడాది జనవరి 11 వ తేదిన మానససరోవరం 13వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆహ్వానించారు. ఖమ్మం జిల్లా పిండిప్రోలు గ్రామంలో గల కాస్మిక్ వ్యాలీ గురించి కాస్మిక్ వ్యాలీ ట్రస్ట్ వైస్ చైర్మన్ రఘురాంప్రసాద్, కాస్మిక్ వ్యాలీ ఇంటర్నేషనల్ అసోసియేట్ మెంబర్ శ్రీకాంతి లు వివరించారు.జ్ఞానమే అన్నింటికన్నా గొప్పది: బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావుధ్యానం వల్లనే జ్ఞానం వస్తుందని, ధ్యానం వల్లనే కర్మరహితం అవుతుందని,కర్మ రహితం వల్లనే మోక్షం లభిస్తుందని బ్రహ్మర్షి పత్రీజీ చెప్పేవారని బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు తెలిపారు. జ్ఞానంతోనే కర్మలు దగ్ధం అవుతాయని, జ్ఞానం పొందినప్పుడే అజ్ఞానం తొలిగిపోతోందన్నారు. ఆత్మకు మించింది లేదని, అన్నింటికంటే ఆత్మే గొప్పదని, ఆత్మేసత్యమని చెప్పారు. ప్రతి ధ్యాని మాస్టర్ గా ఎదగాలని బ్రహ్మర్షి పత్రీజీ ఆకాంక్షించేవారని, ఎంత ఎక్కువ జ్ఞానం ఉంటే అంత గొప్ప మాస్టర్ గా ఎదుగుతారని తెలిపారు. భీమవరంలో ప్రతి నెల 1,2,3 తేదిల్లో జరిగే ఆత్మజ్ఞాన శిక్షణ శిబిరంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆహ్వానించారు. జ్ఞానం పెంచుకునేందుకు ప్రతి ఒక్కరూ సరైన ధ్యానం చేయాలని, ఆత్మజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలను చదవాలని, ఆత్మజ్ఞానం బోధించే వారి సందేశాలు వినాలని, ధ్యానం మార్గంలో సేవ చేయాలని సూచించారు. అనంతరం ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, ధ్యాన సప్తాహం ప్రాజెక్టు చైర్మన్ సంగీతబాబు, బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావును ఘనంగా సన్మానించారు.ఎప్పుడూ ఒకే మూసలో పనిచేయకూడదు: బ్రహ్మర్షి పత్రీజీ ఘనంగా జరుగుతున్న ప్రతీజీ ధ్యాన మహాయాగంలో బ్రేక్ ది రొటీన్ అనే అంశం గురించి బ్రహ్మర్షి పత్రీజీ వీడియా సందేశం ధ్యానులను ఆకట్టుకుంది.ఎప్పుడు ఒకే మూసలో చేసే పనిని బ్రేక్ చేయాలన్నారు. అప్పుడు ఆత్మపురోగతి బాగా ఉంటుందని తెలిపారు. ఎప్పుడూ చేసిందే చేయకూడదని,చేయనిది చేయాలని సూచించారు. ప్రతి రోజు చేసే ఆహారం కాకుండా ఒక రోజు ఉపావాసం ఉండి రొటీన్ ను బ్రేక్ చేయాలన్నారు. అలాగే రోజు వెళ్లే దారిలో ఆఫీస్ కు వెళ్లకుండా కొత్త దారిలో వెళ్లాలని సూచించారు. ప్రతి రోజు ధ్యానం చేస్తే ఒక రోజు ధ్యానం చేయకుండా ఉండాలని అప్పుడే దాని విలువ తెలుస్తుందని చెప్పారు. ప్రతి రోజు ఒకే మూసలో వెళ్లకుండా కొత్తగా చేయాలని తెలిపారు.తాను ఏడాది పాటు మౌనంగా ఉండి రొటీన్ ను బ్రేక్ చేసానని తెలిపారు. ప్రతి రోజు చేసే పనే చేయకుండా వేరే విధంగా చేయాలన్నారు. బ్రేక్ ద రొటీన్ నే వ్రత మహిమా అంటారని తెలిపారు. పుస్తకావిష్కరణ కార్యక్రమం2026 జనవరి ధ్యాన జగత్ మ్యాగజైన్ ను బ్రహ్మర్షి పత్రీజీ కూతురు పరిణిత పత్రీ ఆవిష్కరించారు. ఈ మ్యాగజైన్ గురించి ధ్యాన జగత్ మాసపత్రిక పబ్లిషర్ కేశవరాజు వివరించారు. అనంతరం దైనందన గీత అనందప్రదాత అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, ధ్యాన సప్తాహం ప్రాజెక్ట చైర్మన్ సంగీతబాబు,రూావీ తిరుపతి జిల్లా అధ్యక్షుల కంచిరఘురాం తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సమావేశం

**నూతన జిల్లా స్థాయి కార్యకర్తగా ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన వేల్పుల శ్రీనివాస్ పటేల్**

**కూకట్ పల్లి, డిసెంబర్ 27 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం మేడ్చల్ జిల్లా కార్యనిర్వహక సమావేశం కీసర గుట్టలో జిల్లాస్థాయి కార్యవర్గ సభ్యులకు నియాగమాక పత్రాలను రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ అధ్యక్షతన మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శిగా తెల్ల హరికృష్ణ కి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యనిర్వక కార్యదర్శిగా పెరుమాల రాజ్ కుమార్ పటేల్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్వత సతీష్ కుమార్ పటేల్, రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి ఆకుల సత్యనారాయణ పటేల్, కీసర మండల అధ్యక్షులు చిందం మహేందర్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్వత సతీష్ మాట్లాడుతూ నూతనంగా నియమితులైన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్రంలో ఉన్న మన కుల సభ్యులందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చి రాజ్యాధికార దిశగా తీసుకువెళ్లాలని కోరుతూ, జిల్లాలో ఉన్న నియోజకవర్గం లో డివిజన్ లో సమావేశాలను ఏర్పాటు చేస్తూ యువతలో చైతన్యవంతం తీసుకురావాలని కోరారు.





# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత దుప్పట్లు పంపిణీ

**లయన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు తిరందాస్ జగన్నాథ్**

**చౌటుప్పల్. డిసెంబర్ 27. క్రైమ్ మిర్రర్ :** ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం, వల్ల ప్రపంచంలో ఉన్న అన్ని దేవాలయాలను దర్శనం చేసుకున్నంత పుణ్యము లభిస్తుందని తిరందాస్ జగన్నాథ్ అన్నారు. ఈ సంవత్సరం చలి తీవ్రంగా ఉండడంతో వృద్ధులు, ఆర్థిక స్తోమత లేని వారు దుప్పట్లు లేక ఇబ్బంది పడే వారిని చూసి లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో గర్దాసు వాణి శ్రీనివాస్ ల సహకారంతో గ్రామాలలో ఉన్న నిరుపేద వృద్ధులకు ఉచిత దుప్పట్లను చౌటుప్పల్, చింతలగూడెం, సంగెం గ్రామాలలోని నిరుపేద వృద్ధులకు శనివారం అందజేశారు. దుప్పట్లను అందుకున్న వృద్ధులు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పోలోజు శ్రీనివాస చారి, లైన్స్ క్లబ్ ఆఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, లైన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు తిరందాస్ జగన్నాథ్ ,కార్యదర్శి ఎండి అత్తర్ పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య, చింతల ప్రభాకర్ రెడ్డి, దాత గర్దాసు శ్రీనివాస్ ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కల్వారి టెంపుల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

**తెలుగు రాష్టాల ప్రజలందరికి, క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు..**

**కల్వారి టెంపుల్ నిర్వాహకులు జయరాజ్**



**కూకట్ పల్లి, డిసెంబర్ 27 (క్రైమ్ మిర్రర్) :** కల్వారి టెంపుల్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.సత్యం, ధర్మం, శాంతి అనే ఆయుధాలను ప్రపంచానికి అందించిన కరుణామయుడు శాంతిదూత ఏసు ప్రభు, ప్రేమ,దయ,శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి సదా ఆచరణీయం కల్వరి టెంపుల్ నిర్వాహకులు జయరాజ్ మాట్లాడుతూఈ అత్భుతమైన కల్వరి టెంపుల్ మందిరం లో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా అత్భుతమైన నాలుగు ఆరాధన లు జరుగుతున్నాయి. ఉదయం 6 గంటలకు, 10 గంటలకు, మధ్యాహన్నం 12 గంటలకు, సాయంత్రం 6గంటలకు, ఆరాధనలు ఉన్నాయి. కావునా భక్తులు తమకు వీలైన సమయంలో దేవుని ఆరాధన లో పాల్గొనాలని, దైవాశీస్సులు పొందాలని కలవరి టెంపుల్ తరపున కోరుచున్నాము. క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా రెండు తెలుగు రాష్టాల ప్రజలందరికి, క్రైస్తవ సోదర,సోదరీమణులకు, క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసారు.



# హైదర్ నగర్ ను సమస్య రహిత డివిజన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంకార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

**కూకట్ పల్లి, డిసెంబర్ 27 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని మిత్ర హిల్స్ కాలనీ లో గల పలు సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనుల పై, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, శానిటేషన్, హార్టికల్చర్, జలమండలి విభాగం, వీధిదీపాలు, విద్యుత్ అధికారులు, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కాలనీ లో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలనీ వారి విజ్ఞప్తి మేరకు కాలనీ లో పర్యటించి, సమస్యలను తెలుసుకొని వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ప్రతి చిన్న సమస్య గురించి చర్చించి, వెంటనే సమస్యలు పరిష్కారం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా



ప్రథమ లక్ష్యం అని అన్నారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, హార్టికల్చర్ విభాగం దాసు, శానిటేషన్ విభాగం రమేష్, వీధిదీపాల విభాగం సుధాకర్, జలమండలి సూపర్వైజర్ నరేంద్ర, సునీల్, విద్యుత్ లైన్ మెన్ పాండు, కాలనీ వాసులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర నగర్ కాలనీ నూతన సంక్షేమ సంఘం ప్రమాణస్వీకారం

**బస్తి లో ఉన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం..**

**బస్తి ప్రజలకు నూతన కార్యవర్గం హామీ**

**కూకట్ పల్లి, డిసెంబర్ 27 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల వెంకటేశ్వర నగర్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు శ్రీరాముల వెంకట్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆర్. చంద్ర మోహన్, కోశాధికారిగా ఇ. అరవింద్, కార్యవర్గ సభ్యులు గౌరవ సలహాదారులు సంజీవ్ రెడ్డి, హరినాథ్, వెంకటస్వామి సాగర్, భీమ్ రావు చేతుల మీదుగా శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ బస్తీ యొక్క సమస్యలన్నీ ప్రజా ప్రతినిధి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే దిశగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ యాదవ్, సోములు, రామ్ చందర్, సోమయ్య, రాజేందర్, రవి చందర్, మురళి, యాదగిరి, రమేష్ చారి, అశోక్, శంకర్ సాగర్, శ్రీకాంత్, నరేష్, బాల సిద్దులు, సాయిరాం, నర్సింహా, చంద్ర సాగర్, సోమేశ్, భవాని శంకర్, శ్రీకాంత్, శ్యామ్ రాజ్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# పార్టీలో కోవర్టుల వల్లే అభ్యర్థి ఓటమి

**కోవర్టులను గుర్తించాం త్వరలోనే సస్పెండ్ చేస్తాం : బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ.**

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నిర్వహించిన సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు నర్రి నరసింహ హాజరై ఈ నెలలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో నిలిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి అంతటి భాగ్యలక్ష్మి ఓటమికి గల కారణాలను సమీక్షించి, ముఖ్యుల, కార్యకర్తల నుంచి అభిప్రాయాలను తీసుకున్నా అనంతరం పూర్తి ఆధారాలతో త్వరలోనే (వారం రోజుల్లో) పార్టీలో ఉంటూ ప్రత్యర్థికి మద్దతుగా నిలిచిన వారిని పార్టీ నుంచి తొలగిస్తామన్నారు. నారాయణపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఉన్న తెలంగాణ బిక్షం, చిలువేరు (లారీ) బిక్షం లు స్వయంగా పదవుల నుండి వైదొలుగుతున్నట్టు ప్రకటించారు. భవిష్యత్తులో గ్రామంలో ఏర్పడబోయే నూతన కమిటీకి పూర్తి సహకారం అందిస్తామని పార్టీ సంస్థగత నిర్మాణానికి కలిసికట్టుగా పనిచేస్తామని వారు తెలిపారు. గ్రామంలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలన్నారు.సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన అంతటి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల్లో నా గెలుపును ఆకాంక్షిస్తూ మద్దతుగా నిలిచిన పార్టీ పెద్దలకు,పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.






# విద్యుత్ శాఖ ప్రజాబాట కార్యక్రమం

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 27(క్రైమ్ మిర్రర్):** విద్యుత్ శాఖ ప్రవేశపెట్టిన 'ప్రజాబాట' కార్యక్రమంలో భాగంగా మండలంలో విద్యుత్ వాహకాలను అనగా ట్రాన్స్ఫార్మర్స్ పరిసరాల్లో శుభ్రం చేయడం, లూజ్ లైన్లను సరిచేయడం విద్యుత్కు సంబందించినపనులను పరిశీలించడం జరిగింది. ప్రజలతోనేరుగా మమేకమై వారిసమస్యలను తెలుసుకోవడం, విద్యుత్ సరఫరాకు సంబంధించిన వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం లేదా పరిష్కారానికి హామీ ఇవ్వడంజరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు గ్రామాలను సందర్శించి, వినియోగదారులతోమాట్లాడి, విద్యుత్ సంబంధిత సమస్యలు, మెరుగుదలపై సూచనలు తీసుకోవడం జరుగుతుంది. తక్షణమే మరమ్మత్తులు, సంరక్షణ పనులు చేపట్టడం, విద్యుత్ సేవలను మరింత మెరుగుపరచడం ఈకార్యక్రమం ద్వారా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సీఈ రూరల్ బాలస్వామి, డి.ఈ చౌటుప్పల్ మల్లికార్జున్,ఏడిఈ చౌటుప్పల్ పద్మ, ఏఈ నారాయణపురం దివ్య, ఎస్.బి.ఈ మల్లేష్, ఎల్ఐ.సురేందర్ రెడ్డి, ఎల్.ఎం కృష్ణ రెడ్డి, నరసింహ, గణేష్, మధుసూదన్ రెడ్డి, ఏఎల్ఎంఎస్ మహేష్,సుమన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- **కోమటిరెడ్డి సుశీలమ్మ పౌండేషన్ మునుగోడు నియోజకవర్గం కోఆర్డినేటర్ పెద్దగోని మౌనిక గౌడ్**



**చౌటుప్పల్. డిసెంబర్ 27. క్రైమ్ మిర్రర్ :** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం జనవరి 4 ఆదివారం రోజున మునుగోడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో నివసించే ప్రజలకు మరో మారు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ఇట్టి చక్కటి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ మునుగోడు నియోజకవర్గ కోఆర్డినేటర్ పెద్దగోని మౌనిక గౌడ్ తెలిపారు. శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయం మునుగోడులో ఇట్టి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఉదయం 9 గంటల నుండి నిర్వహిస్తున్నారని తెలిపారు. 50 సంవత్సరాల వయసు పైబడిన వారు కంటి వైద్య శిబిరానికి వచ్చేటప్పుడు విధిగా వారి ఆధార్ కార్డుతో పాటు,వారి ఫోన్ నెంబర్,గతంలో వారు వాడుతున్న మందుల చిట్టి ని కూడా వెంట తీసుకురావాలని సూచించారు. కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అవసరమైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నేర ప్రవృత్తిని విడిచి సమాజంలో హుందాగా జీవించాలి

- **బైండోవర్ షరతులు ఉల్లంఘిస్తే జైలుకే...**
- **రౌడీ షీటర్లకు బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి వార్నింగ్**





**బాలానగర్, డిసెంబర్ 27 (క్రైమ్ మిర్రర్) :** శాంతి భద్రతల పరిరక్షణకు సైబరాబాద్ పోలీసులు పటిష్ఠ చర్యలు చేపట్టారు. రానున్న నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో బాలానగర్ జోన్ పరిధిలో నేర చరిత్ర కలిగిన రౌడీ షీటర్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి ఆదేశాలు, డీసీపీ సురేష్ కుమార్ సూచనల మేరకు శనివారం బాలానగర్ డివిజన్ పరిధిలోని సనత్ నగర్, బాలానగర్ పోలీస్ స్టేషన్లకు చెందిన 23 మంది రౌడీ షీటర్లకు బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఏసీపీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిఐ సక్రమ్ కూడా పాల్గొన్నారు. బైండోవర్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఈ సందర్భంగా ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి రౌడీ షీటర్లను గట్టిగా హెచ్చరించారు. రౌడీ షీటర్లపై పోలీసు నిఘా నిరంతరం ఉంటుందని స్పష్టం చేశారు. బైండోవర్ అయిన నేరస్థులు ఎవరైనా సరే షరతులను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, జైలుకు పంపడం ఖాయమని నొక్కి చెప్పారు. ఇంకా నేరాలకు పాల్పడినా, పునరావృతం చేసినా పీడీ యాక్టును నమోదుచేసి సిపి నుండి నగర బహిష్కరణకు ఉత్తర్వులకు వెనుకాడమని ఏసీపీ తెలిపారు. బైండోవర్ షరతులను ఉల్లంఘించిన రౌడీ షీటర్ అర్జున్ సింగ్ను ఇటీవల మిగిలిన బాండ్ఓవర్ కాలం వరకు రిమాండ్కు తరలించామన్నారు. ఎవరైనా బైండోవర్ షరతులు ఉల్లంఘిస్తే, మిగిలిన కాలానికి తప్పనిసరిగా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. అంతేకాక, పాత నేరాలలో పొందిన బెయిల్ను కూడా రద్దు చేస్తాం. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే వారి పట్ల ఉదారత చూపబోమని," ఏసీపీ నరేష్ రెడ్డి హెచ్చరించారు. మంచి నడవడికతో జీవించాలని సూచన:గతంలో నేరాలకు పాల్పడిన వారు ఆ ప్రవృత్తిని పూర్తిగా విడిచిపెట్టి, సమాజంలో మంచి నడవడికతో, హుందాగా జీవించాలని ఏసీపీ సూచించారు. వారి భవిష్యత్తును, కుటుంబాల సంతోషాన్ని దృష్టిలో పెట్టుకొని మారాలని పిలుపునిచ్చారు. "మంచి ప్రవర్తనతో ఉంటే మీ కుటుంబాలు సంతోషంగా ఉంటాయి. దానితో పాటు సమాజంలో మీకు గౌరవం, గుర్తింపు పెరుగుతాయి," అని రౌడీ షీటర్లకు ఏసీపీ నరేష్ రెడ్డి హితవు పలికారు.

# ఎస్సీ ఎస్టీ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని బహుజన జెఏసి డిమాండ్ నిరసన

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ):** ఎస్సీ ఎస్టీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆదేశాలను తూచ తప్పకుండా అమలు చేయాలని ఎస్సీ ఎస్టీ కేసుల్లో స్టేషన్ బెయిలు ఇవ్వటాన్ని ఉపసంహరించుకోవాలని ఎస్సీ ఎస్టీ చట్టం స్ఫూర్తిని కాపాడి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ . అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు . నినాదాలు చేస్తూ ఫ్ల కార్డులను ప్రదర్శించారు. అనంతరం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బానోతు బద్రు నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గుంతెటి వీరభద్రం అడ్వకేట్ నేరెళ్ల శ్రీనివాస్ కో బికన్వీనర్ నకరికంటే సంజీవరావు వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , అడ్వకేట్ షేక్. నజీమా లు మాట్లాడుతూ పై డిమాండ్లతో పాటు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మళ్లించకుండా గూడేలను, తండాలను అభివృద్ధి చేయాలని , ఈ నిధులను సకాలంలో ఖర్చు పెట్టాలని , లేని పక్షంలో అభివృద్ధి కుంటుపడటమే కాకుండా మంజూరు చేసిన కొట్లాది రూపాయల నిధులు మరిగిపోతాయని అన్నారు. జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో గల అంబేద్కర్ భవనం శిథిలావస్థచేరుకుందని , దీనిని తొలగించి అధునాతన భవన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ , కమిటీ హాల్స్ నిర్మాణాలను చేపట్టాలని కోరారు. ఎస్సీ ఎస్టీ కేసుల విషయంలో అధికారుల ఉదాసీనత ,నిర్లక్ష్య వైఖరి మురళి , నకరికంటి సంజీవరావు కేసుల విషయంలో స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. అధికారులు వీటిపై దృష్టి పెట్టి , సానుకూల దృక్పథంతో సమస్యల పరిష్కారానికి తోడ్పాటు నివ్వాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను తల పెడతామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ పై సమీక్ష సమావేశం నిర్వహించాలని సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. త్వరితగతిగా కాలా పరిమితి దాటిన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నూతనంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు దాసరి శ్రీను ( మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ), కామ ప్రభాకర్, పడిగ పల్లి నాగేశ్వరరావు, నారుమళ్ళ వెంకటేశ్వర్లు, వీరన్న నాయక్ ,శ్రీనివాస్ ,చింతల వెంకటేశ్వర్లు ,కుక్కల రాములు ,జి . అర్జునరావు నాగేందర్ కుమార్ జ్యోతి లక్ష్మి కృష్ణవేణి, స్పందన, శ్రీదేవి, షరీఫా సరోజని, లత , సుధ , కోమలి, స్వాతి, తలారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నాం

- రాష్ట్రంలో ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్యం అన్నారు...ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తున్నారు...!
- వారికి ధర్నా చేసే హక్కు లేదా, దరఖాస్తు ఇచ్చే హక్కు లేదా..?
- ఇదేనా మీరు ఇస్తానన్న ఏడవ గ్యారంటీ ..?రాపోలు నవీన్ కుమార్

**క్రైమ్ మిర్రర్:** నేరేడుచర్ల జర్నలిస్టుల అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నాం అని రాష్ట్రంలో ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్యం అని ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తున్నారనీ జర్నలిస్ట్ లకి ధర్నా చేసే హక్కు లేదా, దరఖాస్తు ఇచ్చే హక్కు లేదా అని ఇదేనా మీరు ఇస్తానన్న ఏడవ గ్యారంటీ అని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంను ప్రశ్నించారు. శనివారం నేరేడుచర్ల మున్సిపాలిటీలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులకు కేసీఆర్ 26,000 అక్రిడేషన్ కార్డులు ఇచ్చారనీ రిపోర్టింగ్ జర్నలిస్టులకు, డెస్క్ జర్నలిస్టులకు అనే తేడా లేకుండా అక్రిడేషన్ కార్డులు ఇచ్చారని గుర్తు చేశారు.మేము అధికారంలోకి వస్తే ఇండ్లు ఇస్తాం, ఇంటి



స్థలాలను ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి అక్రిడేషన్ కార్డులను 10 వేలకు తగ్గించడం దుర్మార్గం అని బిఆర్ఎస్ పార్టీ పక్షాన దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. సోషల్ మీడియా, యూట్యూబ్ జర్నలిస్టులను టెర్రరిస్టులుగా పోల్చడం దారుణమన్నారూ. జర్నలిస్టుల పోరాటానికి బిఆర్ఎస్ పూర్తి మద్దతు తెలుపుతుంది అని ఈ సందర్భంగా అన్నారు.

# నారెగూడలో వైభవంగా మైసమ్మ,ఈదమ్మ దేవాలయాల మొదటి వార్షికోత్సవం..



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** మమ్మేలూ..కట్ట మైసమ్మ.. ఈదమ్మా తల్లీ అంటూ భక్తులు అమ్మవార్లను వేడుకున్నారు.శనివారం నవాబ్ పేట్ మండలం నారెగూడ గ్రామంలో మైసమ్మ,ఈదమ్మ దేవాలయాల మొదటి వార్షికోత్సవ వేడుకలు గ్రామస్తులు కన్నులపండువగా నిర్వహించారు. ఉదయం గ్రామస్తులు ఆలయాల్లో మైసమ్మ, ఈడమ్మ, ఊరదమ్మా అమ్మవార్లను ప్రత్యేక అలంకరణలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని మహిళలంతా మైసమ్మ అమ్మవారికీ పోతురాజులు విన్యాసాల మధ్య బోనాలు,నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెలించుకున్నారు.ఈ కార్యక్రమంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దీపికదశరథ్ మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులు గ్రామస్తులందరి పై ఉండలని చెప్పారు.ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.భక్తుల పాలిట కొంగుబంగారంగా మైసమ్మ తల్లి నిలిచిందన్నారు. అనంతరం గ్రామస్తులలు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడిపూజ

**చౌటుప్పల్.డిసెంబరు 27. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి అత్యంత వైభవంగా ఘనంగా మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ సొల్లేటి పాండురంగాచారి 18వ సంవత్సరం శబరిమల యాత్ర సందర్భంగా దేవాలయంలో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ.. ఒక వ్యక్తి మాల వేసుకుని 18 సంవత్సరాలు శబరి యాత్ర చేయడం గొప్ప అనుభూతి అని తెలియజేశారు. సొల్లేటి పాండురంగా చారి 18వ సంవత్సరాలుగా శబరిమల యాత్ర చేయడం చౌటుప్పల దేవాలయంలో ఈ కార్యక్రమము నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పాండురంగ చారి ని పూజా కార్యక్రమానికి విచ్చేసిన అయ్యప్ప భక్తులు, గురు స్వాములు ఆయనను సన్మానించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్, గురుస్వాములు ఎస్పీ రమణ , విగ్నేశ్వర, తూర్పాటి శంకర్, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, కంచరకుంట్ల వెంకటరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్



రెడ్డి, అంతటి రాము గౌడ్,బోరం రాజశేఖర్ రెడ్డి, పెద్దగోని రమేష్ గౌడ్, ఎలుగుబెల్లి అనిల్, గుత్తికొండ సుధీర్,మోపత్తి దేగేశ్వరరావు, సుక్క సుదర్శన్, కిలారి వెంకటరమణ, సుందగల శ్రీశైలం గౌడ్, సామ శ్రీకాంత్ రెడ్డి, బోరం దయాకర్ రెడ్డి, బడిగ బాలకృష్ణ గౌడ్, బద్దం మధుసూదన్ రెడ్డి, శశికాంత్ స్వామి, చింతల విజయ రెడ్డి, అప్పాడి రమణయ్య, అప్పాడి శ్రీను, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



# పెద్ద కాపర్తి లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:**మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని చిట్యాల మండలం పెద్ద కాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం అన్నారు. శనివారం గ్రామంలోని మహిళలకు ఆయన చీరలను పంపిణీ చేశారు. ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు మహిళల కోసం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాయకులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):**గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య అన్నారు. శనివారంవెంకేపల్లి గ్రామ సర్పంచ్ యిమ్మడి జయకుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంధర్బంగా డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలని, ప్రభుత్వమే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ అయ్యేలా చూడాలని కోరారు. ఈనాటి కార్యక్రమంలో వెంకేపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంట చంద్రారెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు తోణుకునూరు సైదులు గౌడ్. మాజీ సర్పంచ్ కుంట బుచ్చిరెడ్డి కుంట పవన్ రెడ్డి పాల్వాయి పరశరాములు, పాల్వాయి కార్తీక్. పాల్వాయి పరశురాములు పాల్గొన్నారు.

# సీపీఐ 100 సంవత్సరాల వేడుకలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** సిపిఐ 101 సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఎలగలగూడెం గ్రామశాఖ సిపిఐ పార్టీ ఆధ్వర్యములో 100 సంవత్సరాల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సిపిఐ పార్టీ జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో కామ్రేడ్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారి వెంకటేశ్వర్లు,తీర్పారి కృష్ణయ్య,కట్కూరి వెంకన్న పాల్గొన్నారు.



# గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విలీన ప్రక్రియ గందరగోళం

**నార్సింగి సర్కిల్‌ను మణికొండ సర్కిల్‌గా మార్చాలి**

**మణికొండ సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి**

**బీఆర్ఎస్ నాయకుల డిమాండ్**



**గండిపేట(క్రైం మిర్రర్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విలీన ప్రక్రియ గందరగోళంగా అగమ్య గోచరంగా సాగదీశారని మణికొండ బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. గతంలో 20 వార్డులతో ఉన్న మణికొండ మున్సిపాలిటీని కేవలం రెండు డివిజన్‌లు మణికొండ, నెక్నాంపూర్ పేర్లతో పరిమితం చేయడం జరిగిందన్నారు. అట్లాగే 18 వార్డులతో ఉన్న నార్సింగి మున్సిపాలిటీ విలీనం తరువాత మూడు డివిజన్లతో కొనసాగిస్తున్నారన్నారు. మణికొండ, నెక్నాంపూర్ డివిజన్లను కలుపుకోని నార్సింగి సర్కిల్‌గా అవతరించిందన్నారు. జనాభా ప్రతిపాధికన గతంలో ఉన్న మణికొండ మున్సిపాలిటీ నాలుగు డివిజన్‌లకి అవకాశం ఉండగా కేవలం రెండు డివిజన్లకే కుదించి పుప్పాలగూడ వేరే లేకుండా తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఇప్పుడు మణికొండ మున్సిపాలిటీ ప్రాంతానికి చెందిన రెండు డివిజన్లు, నార్సింగి మున్సిపాలిటీకి సంబంధించిన మూడు డివిజన్లు కలిపి నార్సింగి సర్కిల్‌గా అవతరించిందన్నారు. నార్సింగి మున్సిపాలిటీ కన్నా పెద్ద మున్సిపాలిటీ అయిన మణికొండ మున్సిపాలిటీకి నార్సింగి జీహెచ్ఎంసీ సర్కిల్‌గా పేర్కొనడం గతంలో ఉన్న మణికొండ మున్సిపాలిటీకి తీవ్ర అన్యాయం చేసినట్లే అన్నారు. నార్సింగి జీహెచ్ఎంసీ సర్కిల్‌గా ఉన్న పేరును మణికొండ సర్కిల్‌గా మార్చవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎందుకంటే మణికొండ పేరు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుపొందిందన్నారు. ఈ ప్రాంతంలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కంపెనీలు హెూటల్స్, అమెరికన్ కౌన్సిలేట్, ఐటీ హబ్‌కి దగ్గరగా ఉన్న కారణంగా మణికొండ ఇప్పటికే ప్రపంచ పటంలో నిలిచిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పేరు ఉన్న మణికొండని తీసుకువెళ్లి నార్సింగి సర్కిల్‌గా మార్చడం అన్నది ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం చేయడమే అన్నారు. ప్రస్తుతం ఉన్న నార్సింగి జీహెచ్ఎంసీ సర్కిల్ పేరును మణికొండ జీహెచ్ఎంసీ సర్కిల్‌గా మార్చి మణికొండలో నూతనంగా నిర్మితమైన కార్యాలయ భవనంలో సర్కిల్ కార్యాలయాన్ని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణికొండ బీఆర్ఎస్ నాయకుల గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, మొహమ్మద్ ఆరిఫ్, భానుచందర్, షేక్ ఆరిఫ్, బొడ్డు శ్రీధర్, సుమనళిని, దేవీప్రియ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి నుండి మేడారం ప్రత్యేక బస్సులు

**- జిల్లా ప్రజలకు శుభవార్త తెలిపిన డిపో మేనేజర్**

**- ప్రత్యేక బస్సు సర్వీసులపై మహాలక్ష్మి పథకం వర్తిస్తుంది : డిపో మేనేజర్**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డిపో మేనేజర్ శ్రీమతి ఎ. ఇందు రిపోర్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ..%ు+ూ=ుజ% భూపాలపల్లి డిపో నుండి మేడారం మహాజాతరకు ముందుగానే ప్రత్యేక బస్సుల ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈ బస్సులు భూపాలపల్లి నుండి చెల్పూర్, ఘనపూర్, ములుగు, గోవిందరావుపేట, పస్రా, తాడ్వాయి మీదుగా మేడారం వరకు ప్రయాణిస్తాయి అని అన్నారు.

**భూపాలపల్లి నుండి మేడారం బస్సు టైమింగ్స్:**

08:00, 09:00, 16:10, 17:10 గంటలకు.

మేడారం నుండి భూపాలపల్లి బస్సు టైమింగ్స్: 10:40, 11:40, 18:45, 19:45 గంటలకు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ప్రత్యేక బస్సు సర్వీసులపై మహాలక్ష్మి పథకం కూడా వర్తిస్తుందని తెలిపారు. ప్రయాణికుల రద్దీని బట్టి అవసరమైతే అదనపు ట్రిప్పులు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ గొప్ప అవకాశాన్ని జిల్లా ప్రజలు మరియు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి డిపో మేనేజర్ శ్రీమతి ఎ. ఇందు కోరారు.

# నర్సాపూర్ డబల్ బెడ్ రూమ్ ల వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 27:** మెదక్ జిల్లా నర్సాపూర్ లో ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని స్థానిక ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఎం డౌన్ డౌన్, నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే ఇవ్వాలని, జై తెలంగాణ, కెసిఆర్ జిందాబాద్ అంటూ.. నినాదాలు చేశారు. అనంతరం ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడారు. గత నాలుగు రోజుల క్రితం నర్సాపూర్ పట్టణానికి చెందిన కొంతమంది నిరుపేదలు తమను కలిసి పట్టణంలోని డబల్ బెడ్ రూములు తమకు ఇప్పించవలసిందిగా ప్రాధేయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి బాధను గమనించిన తాము వెంటనే స్పందించి రెండు రోజుల్లో మీ కోసము ధర్నా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని వారికి వివరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబల్ బెద్రూమ్ ఇల్లు ఇచ్చే సమయంలో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగగా ప్రభుత్వం మారడంతో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయడం ఆగిపోయిందని అన్నారు. ఈ ఇండ్లు గత ప్రభుత్వం కేసీఆర్ మంజూరు చేశారు మరి ప్రభుత్వం మారిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కనుక ఈ డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే అవి పూర్తి చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్లు పంచి ఇవ్వకపోవడాన్ని చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదల మీద ప్రేమ లేదని దీనిబట్టి తెలుస్తుందని అన్నారు. నర్సాపూర్ పట్టణంలో జీవనం కొనసాగిస్తున్న పేదలు కిరాయిడ్లలో నివసిస్తూ వేలకు వేలు కిరాయిలు కడుతూ జీవనం నెట్టుకొస్తున్నారని, అలాంటి వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తే కిరాయి ఇండ్లలో ఉండి కిరాయిలు కట్టే పరిస్థితి తగ్గుతుందని అన్నారు. వారి జీవన పరిస్థితులు మెరుగుపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. నర్సాపూర్ పట్టణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు 254 ఇప్పటివరకు అన్ని పనులు పూర్తి చేసుకొని పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, ఇంకా 248 ఇండ్లు ఆయా దశల్లో పనులు చేయవలసి ఉందని అన్నారు. వాటిని పూర్తి చేయడానికి బడ్జెట్ అవసరం అన్నారు. వెంటనే మిగతా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయడానికి బడ్జెట్ రిలీజ్ చేసి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఆమె సూచించారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయితున్న ఇప్పటివరకు ఈ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి మనసు రావడంలేదని ఆమె విమర్శించారు.



## జిహెచ్ఎంసి లో విలీనమైన అన్ని విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులందరికీ జిహెచ్ఎంసి వేతనాలు అమలు చేయాలని

**- తెలంగాణ మున్సిపల్ సంఘం (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**

**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరిస్తూ శంషాబాద్ జోన్ ఏర్పాటు చేయడం జరిగింది. నూతనంగా జోనల్ కమిషనర్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు అనేపు ప్రభు, శంషాబాద్ మండల ఏఐటిసియు సీనియర్ నాయకులు నర్రాగిరి, ఏఐటియుసి సీనియర్ నాయకులు ఆర్ యాదగిరి జోనల్ కమిషనర్ కే .చంద్రకళకి పుష్పగుచ్చం ఇచ్చి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. జోనల్ కమిషనర్ కార్మికుల సమస్యల మీద వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటర్న్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరిస్తూ కొత్తగా ఏర్పాటు చేసిన శంషాబాద్ జోన్ లో ఉన్నటువంటి ఆదిభట్ల, బడంగ్ పేట్, జల్ పల్లి, శంషాబాద్ సర్కిల్ లలో పనిచేస్తున్న కార్మికులందరికీ మున్సిపల్ వేతనాలు కాకుండా జిహెచ్ఎంసి పరిధిలో ఇస్తున్నటువంటి వేతనాలు అమలు చేయాలని మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కమీషనర్నీ కోరడం జరిగింది. జోనల్ కమిషనర్ స్పందిస్తూ తప్పకుండా జిహెచ్ఎంసి మాదిరిగానే వేతనాలు అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

## బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ని సర్కిల్ గానే కొనసాగించాలి



**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ని సర్కిల్ గానే కొనసాగించాలి బండ్లగూడ సర్కిల్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ని జిహెచ్ఎంసి లో విలీనం చేస్తూ డీ లిమిటేషన్ లో భాగంగా బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ గా కొనసాగిస్తామని అధికారులు ప్రకటించారు కానీ తర్వాత తుది ప్రకటనలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ గా తీసివేస్తూ రాజేంద్రనగర్ సర్కిల్లో కొనసాగించడం సరైనది కాదని అభిప్రాయపడ్డారు. ఒక కార్పొరేషన్ గా వెలుగొందిన బండ్లగూడ జాగిర్ని సర్కిల్ గా కొనసాగించకుండా రాజేంద్రనగర్ సర్కిల్లో కలపడం సరైనది కాదని అధికారులు ఏ విధంగా నిర్ణయం తీసుకుంటారని ఈ నిర్ణయం ప్రజలను అవమానించడమేనని అన్నారు. గండిపేట మండల్ ని రెండు విభాగాలుగా విడగొట్టడం సరైనది కాదని గండిపేట మండలాన్ని మొత్తం ఒకే పరిధిలో ఉంచుతూ హైదర్ షాకోట్, బండ్లగూడ జాగిర్ కిస్మత్పూర్ డివిజన్లను నార్సింగి సర్కిల్లో కలిపి శేరిలింగంపల్లి జోన్లో కొనసాగించాలని ప్రభుత్వ పెద్దలకు అధికారులకు విజ్ఞప్తి చేశారు.